విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25, డిసెంబర్ 2024

నాపరాతి సమస్యపై మంత్రుల భేటీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : నాపరాతి పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభం, సమస్యలను రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తో రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చర్చించారు. మంగళవారం సచివాలయంలోని గనులు భూగర్భ వనరుల శాఖ చాంబర్లో ఇరువురు మంత్రులు నాపరాతి సమస్యపై భేటీ అయ్యారు. సమావేశంలో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఆ శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, నాపరాతి గనుల యజమానుల ప్రతినిధులు పాల్గొన్నారు. నాపరాతి ఖిల్లాగా పేరుపొందిన బనగానపల్లి నియోజకవర్గంలో వేలాదిమంది ఆ పరిశ్రమపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని, అలాంటి పరిశ్రమ నష్టాల బాటలో నడుస్తుందని మంత్రి రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. నాపరాతిపై గతంలో ఎప్పుడో తీసుకువచ్చిన కన్సిడరేషన్ ఫీజును ఈనెల 16 నుండి వసూలు చేసేందుకు ప్రయత్నించింది. నష్టాలతో ఉన్న పరిశ్రమను ఆదుకోవాల్సింది పోయి కన్సిడరేషన్ ఫీజు చెల్లించాల్సి రావడంతో మండలం లోని జిల్లా సరిహద్దులో రాయల్టీ చెక్పోస్ట్ వద్ద గనుల యజమానులు, కార్మికులు, కూలీలు, లారీ, ట్రాక్టర్ల యజమానులతో పాటు లోడింగ్, అన్ లోడింగ్ కూలీలు ఈ నెల 18వ తేదీ నుండి నిరసన దీక్షను చేపట్టారు. నిరసన దీక్షను ఈనెల 23వ తేదీన సందర్శించిన మంత్రి బీసీ వారి సమస్యలను అడిగి తెలుసుకొని, 24వ తేదిన మంత్రి బిసి గనుల యజమానులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్రకు సమస్యలను విన్నవించారు. నాపరాతి సమస్యలపై స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర నా ప్రతి గనుల యజమానులు కార్మికులు కూలీలు సమస్యలను ఆర్థిక ఇబ్బందులను ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు గనుల యజమానుల ప్రతినిధులు తెలిపారు. సమస్యకు సంబంధించిన అన్ని వివరాలను ఉన్నత అధికారులతో చర్చించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. పర్యావరణ అనుమతులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెంట టిడిపి మండల అధ్యక్షులు మూల రామేశ్వర రెడ్డి, గనుల యజమానుల ప్రతినిధులు సూర్యనారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానాన్ని వెంటనే ఉపసంహరించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని ఎఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ రైతు నల్ల చట్టాల జీవో కాపీలను సంజీవనగర్ సెంటర్ లో దహనం చేశారు. జాతీయ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్డి-3 కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన సూత్రాలకు కట్టుబడి ఉండకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని, నిజమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అన్ని రైతు సంఘాలు, వేదికలలో చర్చలు, సంప్రదింపులు జరపాలని సుప్రీంకోర్టు కూడా కోరిందని పేర్కొన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో చరిత్రాత్మక రైతుల పోరాటం నేపథ్యంలో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందన్నారు. రైతు నాయకుడు జిగ్జిత్ సింగ్ దల్లే వాలే ప్రాణాలను కాపాడేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణిచివేత ధోరణి ఆపాలని, పెండింగ్లో ఉన్న రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రపతికి వినతిపత్రాన్ని అందజేయాలని కలెక్టర్ ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు హుసేని, నబిసా రవికుమార్ దానం దస్తగిరి, రంగయ్య రమణ శేషు తదితరులు పాల్గొన్నారు.

31 లోపల రైతులు పంటల బీమా చేసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : ఈ నెల 31 లోపల రైతులు తమ పంటలకు పంటల బీమా చేసుకోవాలని ఆత్మకు వ్యవసాయ శాఖ ఏడిఏ అంజనేయులు తెలిపారు. మండలంలోని ఎర్రగూడూరు, భానుముక్కల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకు వ్యవసాయ శాఖ ఏడిఏ అంజనేయులు పాల్గొని మాట్లాడుతూ పంటల బీమా 31వ తేదీ ఆఖరి తేదీ కావున అందరూ పంటల బీమా చేసుకోవాలనీ రైతులకు సూచించారు. మినుము పంటలో బయోలు మందులు వాడడం వల్ల తెల్ల దోమఉధృతి ఎక్కువ అవటం జరుగుతుందనీ కావున మీరు బయోలు మందులు నాసిరకం మందులను పిచికారి చేయవద్దని తెలిపారు. పచ్చ అట్టలు పెట్టి మినుము పంటలో దోమ ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. మండల వ్యవసాయఅధికారి పనీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తమ ఇంటి వరకు ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గ చరణ్, గ్రామ వ్యవసాయ సహాయకులు సాజిద్ బాష, ఎంపీఓ ఇలియాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ బాదుడుపై ఈ నెల 27న పోరుబాట

విశాలాంధ్ర - నందికొట్కూరు: వైసీపీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపుపై పోరుబాటకు సిద్ధం కావాలని వైసీపీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న మల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు మన్సూర్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం పోరుబాటకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త డా.సుధీర్ దారా ఆదేశాల మేరకు ఈ 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపుపై వైసీపీ పోరుబాటకు సన్నదం కావడం జరిగిందన్నారు. పగిద్యాల మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, జూపాడుబంగ్లా జెడ్‌పిటిసి పోచా జగదీశ్వరరెడ్డి, నందికొట్కూరు కౌన్సిలర్ నాయబ్, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, మాజీ సోసైటీ చైర్మన్ వైవిరమణ, నంద్యాల జిల్లా వైసిపి ప్రచారకమిటి అధ్యక్షుడు కొకిల రమణారెడ్డి, తిరుమల్ రెడ్డి, జబ్బార్, చింతా విజయ్‌కుమార్, గోవిందరెడ్డి, నాగశేనారెడ్డి పాల్గొన్నారు.

వినియోగదారుడే ఉత్పత్తిదారుడు

విశాలాంధ్ర - చాగలమర్రి: ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన ద్వారా గృహ వినియోగారుడు విద్యుత్ ఉత్పత్తి దారుడిగా మారే అవకాశం కలుగుతుందని ఆళ్లగడ్డ సబ్ డివిజన్ విద్యుత్ ఏడీఈ రవికాంత్ చౌదరి తెలిపారు. మంగళవారం పట్టణంలోని రిక్వెస్ట్ స్టేజీ వద్ద ఫరూఖ్ తన ఇంటికి ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాయితీతో సౌర విద్యుత్ సులభతరం చేసిందని అన్నారు. గృహాలపై విద్యుత్ వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్లను అమర్చుకోవడం ద్వారా వినియోగదారుడు తమకు కావాల్సిన కరెంట్‌ను వాడుకొని మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించ వచ్చని అన్నారు. అధిక ప్రయోజనాలు కలిగిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకు నేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని నచ్చిన వెండర్ల ద్వారా సోలార్ రూఫ్ టాప్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అనంతరం మండలంలో మొట్టమొదటి సోలార్ రూఫ్ టాప్‌ను అమర్చుకున్న ఫరూఖ్‌ను విద్యుత్ అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ షాజహాన్, లైన్‌ఇన్స్పెక్టర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలోని గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గాయత్రి అధ్యక్షతన వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రావతి హాజరయ్యారు. లెక్షరర్ గాయిత్రి విద్యార్థులకు వీడియో ద్వారా వినియోగదారుల హక్కులు సమస్యలు రక్షణ చట్టం తదితర అంశాల పట్ల అవగాహన కల్పించి, విద్యార్థులకు ప్రతిభ పోటీలను నిర్వహించారు. వినియోగదారుల హక్కుల గురించి ప్రతిభ చాటి విజయం సాధించిన చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులను ప్రిన్సిపల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు విజయరేఖ, పూజితలు పాల్గొన్నారు.

స్పర్శ దర్శనం, ఆర్జిత అభిషేకాలు నిలుపుదల

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో జనవరి ఒకటో తేదీన ఐచ్చిక సెలవు రోజు కారణంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి స్వామివారి స్పర్శ దర్శనం పూర్తిగా నిలిపివేయడం జరిగిందని ఇవో ఎం.శ్రీనివాసరావు తెలిపాడు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని స్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు ఉదయస్థమాన సేవ ప్రాతకాల సేవ ప్రదోషకాల సేవలను నిలుపుదల చేయడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా క్యూ లైన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు భక్తులకు కావాల్సిన అన్ని లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఉంచేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

దరఖాస్తు చేసుకున్న సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డిపేర్కొన్నారు. మంగళవారం కోయిలకుంట్ల మండల పరిధిలోని రేవనూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ప్రతి అర్జీని పరిశీలించిపరి ష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య, వీఆర్వో ఈరన్న,రైతులు పాల్గొన్నారు.

పాడి పంటలతో రైతులకు లాభసాటి

విశాలాంధ్ర - వెలుగోడు : మండలం మోత్కూరు, మాధవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. వారు మాట్లాడుతూ రైతులకు పంటలతో పాటు పాడి పశువులు కూడా ఉండాలని, పాడిపంటల ద్వారా రైతులకు చాలా లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. స్థానిక రైతులతో కలిసి పొలాలను పరిశీలించిన అనంతరం గ్రామంలోని ప్రజలతో స్థానిక గ్రామ సచివాలయం నందు రైతులు పంటలు వేసుకుని మొదలు, పంట నూర్పులు చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు, తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోని, రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని, తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని ఏవో చెప్పారు. ప్రతి మహిళా రైతు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం రైతులకు సేంద్రీయ వ్యవసాయమే లాభసాటిగా ఉంటుందని, రబీ సీజన్ లో సాగు చేసిన పంటలు పంట బీమాతో పాటు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఏవో పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు పశు వైద్య సిబ్బంది శ్రీనివాసులు, వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి, నాగలింగం, పలువురు రైతులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - నందికొట్కూరు: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజక వర్గం ఎమ్మెల్యే జయ సూర్య సహకారంతో మంగళవారం పట్టణంలోని నాగలూటి రోడ్డులోని క్రీడా మైదానంలో ఏబీఎం సంఘం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వాహకులు నిమ్మకాయల మోహన్, కళాఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్న మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్‌లు చిన్న రాజు, భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ముర్తు జవాలి, లాయర్ జాకీర్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఏబీఎం పాలెం సంఘానికి చెందిన యవనస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజే తగా నిలిచిన వారికి క్రిస్మస్ పర్వదినాన బహుమతులను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు ఏబీఎం సంఘస్తులు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన ఎమ్మెల్యేకు ఏబీఎం సంఘ పెద్దలు, నిర్వాహకులు అభినందనలు తెలిపారు. టిడిపి నాయకులు, ఏబీఎం సంఘం యవ్వనస్తులు పాల్గొన్నారు.

మట్కా బీటర్లు అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మట్కా నియంత్రనే లక్షంగా ముమ్మర తనిఖీలు చేసి ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.1,02,070లను స్వాధీనం చేసుకున్న త్రీ టౌన్ సిఐ సూర్యమౌళి తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా మట్కా, జూదం మొదలగు నియంత్రించుటకు నంద్యాల 3 టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి, ఎస్సై సత్యనారాయణ వారి సిబ్బంది సహాయంతో విస్తృత తనిఖీలు చేయుచుండగా నంద్యాల టౌన్ నూనెపల్లి జిలేబి సెంటర్ వద్ద ఇద్దరు వ్యక్తులు మట్కా ఆడుటకు ప్రజలను ప్రేరేపించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయుచుండగా వారిని పట్టుకుని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మట్కాకు సంబంధించిన చీటీలను రూ.1.70 లక్షల నగదు స్వాదినం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకై జనవరి వేడుకలను పూల మొక్కలతో జరుపుకుందాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన జనవరి వేడుకలను పూల మొక్కలతో జరుపుకుందాం అనే బ్యానర్లను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు. జనవరి శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసే తన అభిమానులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు అందరూ స్వీట్స్, పూలదండలు, బొకేలు కాకుండా పూల మొక్కలతో, నోటు పుస్తకాలతో శుభాకాంక్షలు తెలియజేయాలని మంత్రి ఫరూక్ సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పూల మొక్కలతో, నోటు పుస్తకాలతో జనవరి వేడుకలు జరుపుకుందామని ఏర్పాటుచేసిన బ్యానర్లను ఆవిష్కరించే కార్యక్రమంలో మంత్రి ఫరూక్‌తో పాటు పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మన నంద్యాల పట్టణంలో ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, జనవరి ఒకటో తారీఖున ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో రెడ్ క్రాస్ సంస్థ చాలా సంవత్సరాలుగా కృషి చేస్తుందని, మరియొకసారి జిల్లా ప్రజలందరికీ ఈ విషయమై అవగాహన కల్పిస్తున్న రెడ్ క్రాస్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ బాష, ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్ సమీ పాల్గొన్నారు.

కురువలు సామాజికంగా చైతన్యవంతులు కావాలి

విశాలాంధ్ర -గడివేముల : కురువ కులస్తులు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతూ చైతన్య వంతులు కావాలని మాదాసి కురువ, మాదారి కురువ విభాగపు వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ అన్నారు. మంగళవారం నాడు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు పాపారాయుడు మాదాసి కురువ మాదారి కురువ విభాగపు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన నిజాన్ని నిర్భయంగా ధైర్యంగా మాట్లాడే వ్యక్తి గడ్డం రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలసి శాలువాగప్పి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రామకృష్ణ మాట్లాడుతూ గతంలో కురువ కులస్తులు అనాదిగా గొర్రెలు మేకలు మేపుకొని సంచార జీవనం గడిపే వారని, ప్రస్తుత పరిస్థితులలో వారి పిల్లలు ఉన్నత చదువులు చదివి ఎంతో అత్యున్నతమైన పదవులు పొందుతూ ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతున్నారని అన్నారు. 70 సంవత్సరాల కాలం నాటి నుంచి ఏ రాజకీయ పార్టీ కూడా మాదాసి కురువ మదారి కురువలను గుర్తించలేదని, ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కురువలను గుర్తించి మాదాసి కురువ మదారి కురువ విభాగపు వైసీపీ రాష్ట్ర అధ్యక్షునిగా తనను నమ్మి ఈ పదవి ఇవ్వడం ఎంతో గర్వకారణం అన్నారు. కురువ కులస్తుల పుట్టుకతోనే కురువ అనే పదం తమ కులంలో వచ్చిందని కాలక్రమేనా అధికారుల నిర్లక్ష్య మో రాజకీయ పార్టీల అభద్రత కారణంగాను కురువ అనే పదం అధికారుల రికార్డులలో లేకుండా పోయిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ సవరణలో కూడా కురువ కులస్తులు మాదాసి కురువ మాదారి కురువగా ఉన్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం లో సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కురువ కులస్తులను గుర్తించి జీవో నెంబర్ 53 ను ఇచ్చి మాదారి కురువ మాదాసి కురవలగా కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని అధికారులకు సందేశాలను పంపించారని ఆయన గుర్తు చేశారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొర్రెలకు పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - నంద్యాల : పల్నాడు జిల్లా నారాయణపురం గ్రామం వద్ద రోడ్డుపై ఉన్న గొర్రెల మందపై ప్రైవేటు ట్రావెల్ బస్సు తొక్కించిన సంఘటనలో 200 గొర్రెలు, మేకలు దుర్మరణం చెందిన సంఘటనలో చనిపోయిన గొర్రెల,మేకలకు రెండు కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఏపీ గొర్రెల, మేకల పెంపకం దారుల గౌరవాధ్యక్షులు, ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్రప్రదాన కార్యదర్శి కె.రామాంజనేయులు ఓ ప్రకటనలో మంగళవారం డిమాండ్ చేశారు. గాయపడిన గొర్రెల యజమానులు ఆవుల మల్లేష్, కర్రెప్పలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. స్వయం ఉపాధితో తెలంగాణ ప్రాంతం నుండి గొర్రెలను మేపుకునేందుకు వలస వచ్చి, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి బలైన గొర్రెల మేకల యజమానులకు నష్టపరిహారం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు .ఈ సంఘటనపై స్పందించి సందర్శించిన రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇచ్చిన హామీ కేవలం కాగితాలకి పరిమితం కాకుండా పోయిన గొర్రెల మేకలకు పరిహారం, గొర్రెల మేకల యజమానులు ఆవుల మల్లేష్, కర్రెప్పలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి, ప్రైవేట్ బస్సు యజమాని నుండి కూడా బాధితులకు నష్ట పరిహారం అందించేందుకు కృషి చేసి, గొర్రెల మేకల పెంపకం వృత్తితో జీవిస్తున్న గొర్రెల కాపరులను ఆదుకోవాలన్నారు.

వందేళ్ల పండుగ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - కొత్తపల్లి: ఈ నెల 26న జరగనున్న ఎర్రజెండా వందేళ్ళ పండగను జయప్రదం చేయాలని కొత్తపల్లి మండలం సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకట శివుడు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఈ విషయంపై కొత్తపల్లి గ్రామంలో సిపిఐ నేతల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రజెండా వంద సంవత్సరాలుగా ప్రజల పక్షాన పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐకి పదవులు, అధికారం ముఖ్యం కాదని, కేవలం ప్రజా సమస్యలే ముఖ్యమని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ జరగనున్న ఎర్రజెండా వందేళ్ళ పండగలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులుపాల్గొన్నారు.

సేవలకు గుర్తింపు

విశాలాంధ్ర - డోన్ రూరల్: తాను చేసిన సేవలకు గుర్తింపు లభించిందని రెవరెండ్ డాక్టరు బందెల రాజు తెలిపారు. మహా కృపను బట్టి సేవా జీవితంలో రాష్ట్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ అధికారులైన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి నుండి సన్మానం పొందడం ఎంతో సంతోషకరమని రాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హైటీ క్రిస్మస్ అన్ని జిల్లాలలో జరుపుతున్న సందర్భంగా జిల్లాలో క్రైస్తవ సమూహం, ప్రజల మధ్య నంద్యాల జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డిఎండబ్ల్యూ మైనార్టీ డిపార్ట్మెంట్ వారిచ

సంతాపం తెలిపిన మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - డోన్ రూరల్: మండలంలోని యు.కొత్తపల్లె గ్రామంలో టీచర్ ఎన్ఎస్ బాబు తమ్ముని కుమారుడు రామిజ్ రాజా యాక్సిడెంట్ కారణంగా మరణించడంతో టీడీ.ఈ యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి సంతాపం తెలిపారు. మృతదేహానికి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

స్మశాన వాటిక రస్తా పనులు ప్రారంభం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని హిందు స్మశాన వాటిక రస్తా అభివృద్ధి పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలతో మంగళవారం చేపట్టారు. ఈనెల 23వ తేదీన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మండల కేంద్రంలో రస్తా, కంప చెట్లు రాళ్లతో ఉన్న హిందూ స్మశాన వాటికను పరిశీలించారు. స్మశానవాటికలో అభివృద్ధి పనులతో పాటు రస్తా ఇరువైపులు ఉన్న కంప చెట్లను తొలగించాలని అధికారులను ఆయన ఆదేశించారు. దీంతో ఎంపీడీవో, ఈఓఆర్డీ, కార్యదర్శులు స్పందించి జెసిబితో రస్తాక్ ఇరువైపులు ఉన్న కంప చెట్లను స్మశాన వాటికలోని కంపచెట్లు రాళ్లను తొలగించే పనులను చేపట్టారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సన్మానం జరిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలన్నారు.

ముస్లిం సమాజాన్ని ఆదుకునేది టీడీపీనే

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ముస్లిం సమాజాన్ని ఆదుకునేది టీడీపీయేనని ఎపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. నంద్యాల బస్టాండ్ ఎదురుగా ఉన్న అంజుమన్ షాదీఖానాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ ను మౌలానాలు హృదయ పూర్వకంగా ఆహ్వానించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు అన్ని విధాల ఆదుకుంటుందన్నారు సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మసీదులకు మరమ్మతుల కోసం అలాగే మౌజాన్, పేష మాములకు జీతభత్యాలు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మొహమ్మద్ ఈసుబ్, మౌలానా హుస్సేన్, మౌలానా అయూబ్, అబ్దుల్ వహీద్ హాఫీజాబ్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ బియబాని, బిల్డర్ అబ్దుల్లా, టిడిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శులు ఫరీద్, రషీద్, నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఆధునిక సాంకేతికను రైతులు అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పంటల సాగులో రైతులు ఆధునిక సాంకేతికతను జోడించి మేలు కువలు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని కమ్మవారి పల్లి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాగు చేసిన ప్రస్తుత పంటల పరిస్థితులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. శనగ, మొక్కజొన్న, కంది, తదితర పంటల సాగులో మెలకువలు రైతులకు తెలిపారు. పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, స్వల్పకాలిక పంటల సాగు మీద అవగాహన కల్పించారు. రబీలో శనగ పంట సాగు చేసే పొలాలలో ముందుగా ఖరీఫ్ లో కొర్ర, మినుము, సోయా తదితర స్వల్ప కాలిక పంటలను సాగు చేస్తే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. వర్షాధారంగా రెండు పంటలను పండించే రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను మెలుకులను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించి లాభాలు పొందాలన్నారు. అనంతరం రైతులు వ్యవసాయ అధికారులతో కలిసి ఆయన గ్రామ పరిధిలో సాగుచేసిన సెనగ కంది తదితర పంటలను పరిశీలించారు. కోయిల కుంట్ల ఏడిఏ సుధాకర్, మండల వ్యవసాయ అధి కారిణి జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగ రాజు, వనిత వీఏఎలు చిన్నయ్య, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ ఎంపీఈవోలు సునియ, మనోహర్ పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టాలపై ప్రజల్లో అవగాహన అవసరం

విశాలాంధ్ర - డోన్ రూరల్: వినియోగదారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు ఎస్. రామకృష్ణారెడ్డి, సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి అన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన విశిష్ట అతిథిగా మొదటి శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి జ్యోతి విచ్చేసి ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి శ్రేణి న్యాయమూర్తి జ్యోతి మాట్లాడుతూ అక్రమ వ్యాపార పద్ధతులకు వ్యతిరేకంగా వినియోగదారులను రక్షించే హక్కు వినియోగదారుల రక్షణ చట్టాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగదారుడే. వస్తువు కొనుగోలులో వినియోగదారుడు నష్టపోతే సంబంధిత బిల్లు కన్జూమర్ కోర్టును ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు. ఎస్.రామకృష్ణారెడ్డి, పి.మహమ్మద్ రఫి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ వ్యాపారస్తులు కల్తీ ఆహార పదార్థాలను విక్రయించకుండా ఉండాలని వినియోగదారుడే వ్యాపార అభివృద్ధికి పునాది అని ప్రపంచవ్యాప్తంగా వినియో గదారుల హక్కుల పరిరక్షణ, హక్కులకు విఘాతం కలిగించే అనైతిక అవినీతిపరులను కట్టడి చేయడం లాంటి అంశాలు ప్రజల్లో నిరంతర అవగాహణ అవసరమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఐఎఎల్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.రాముడు, సీనియర్ న్యాయవాదులు నారాయణ, శివరామకృష్ణ, మద్దిలేటి, రవి, ఎం.కుమారి, న్యాయవాదులు, జ్యోతి హై స్కూల్ ఉపాధ్యాయులు రంగస్వామి, సర్దార్, ఫరీదా, లీలావతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో రైతు సంఘం ఆధ్వర్యంలో మిరప పంటను ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్‌యాదవ్‌లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మిరప పంట పండించడానికి లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టార న్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి చేతికి అందక రైతులు అప్పుల పాలవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరా రు. దళారులు రైతులను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత వారం రోజుల నుంచి మిరప ధరలు పతనమవుతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే దళారులను నియంత్రించి మిర్చికి గిట్టుబాటు ధర కల్పించి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, మండల కార్యదర్శి వీరేష్, కమిటీ సభ్యులు రాజు, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కీచక అధ్యాపకుడిపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలోని కెవిఆర్ మెమోరియల్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, లైంగిక దాడులకు పాల్పడిన కంప్యూటర్ లెక్చరర్ భాస్కర్‌పై కేసు నమోదుచేసి,కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ రంగస్వామి, ఏఐవైఎఫ్ మండల కార్యవర్గ సభ్యులు సంజీవ్ ఆధ్వర్యంలో స్థానిక అంపయ్య సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థిని, విద్యార్థులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కెవిఆర్ మెమోరియల్ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ లెక్చరర్ భాస్కర్ ఇంటర్ సెకండియర్ చదువుతున్న అమ్మాయిపై క్లాస్ రూమ్ నందు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, విద్యార్థినీపై లైంగిక వేధింపులు పాల్పడినట్లు చెప్పారు. విద్యార్థినిని ఇబ్బందులకు గురిచేస్తూ ప్రైవేట్ పార్ట్స్ టచ్ చేస్తూ అమ్మాయిని ఏడిపించడం జరిగిందని, అమ్మాయి వెంటనే కేకలు వేయడంతో తోటి విద్యార్థులు వచ్చి రక్షించారని తెలిపారు. విద్యాబుద్ధులు నేర్పే లెక్చరర్స్ ఈవిధంగా చేస్తే కళాశాల అమ్మాయిలకు ఏవిధంగా రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు. కళాశాలలో విద్యార్థినీపైన లైంగిక వేధింపులకు పాల్పడిన కంప్యూటర్ లెక్చరర్ భాస్కర్ ను వెంటనే కళాశాల యాజమాన్యం విధుల నుంచి తొలగించి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులందరిని సమీకరించి ధర్నా, రాస్తారోకో నిర్వహించి భాస్కర్‌పై కేసు నమోదు చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరుకొని కెవిఆర్ కళాశాల కంప్యూటర్ లెక్చరర్ భాస్కర్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎస్ఐ ఎవి శ్రీనివాసులుకు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు వీరేంద్ర, మునిస్వామి, సిద్దు, పులికొండ, వీరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి జిల్లా ఇంఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టిజి భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషలు జిల్లా ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారని వారు తెలిపారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమన్నారు. ఏసుక్రీస్తు గొప్ప శాంతి దూత అని, శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి అని తెలిపారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రులు కోరారు. జిల్లాలోని క్రైస్తవ సోదర సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహనపై ర్యాలీ

విశాలాంధ్ర-సి.బెళగల్: మండల పరిధిలోని కంపాడు గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయధికారి మల్లేశ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో పెరటి తోటలు వేసుకోవాలని వాటిని తినడం ద్వారా ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకట రమణయ్య, విస్తరణ అధికారి బిందు, విఎహెచ్ఏ శశిదేవి, యూనిట్ ఇంచార్జ్ శేఖర్,ఐసీఆర్పీ పరుశరాముడు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర- చిప్పగిరి: రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులను గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందని మండల ఇన్చార్జి తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ అన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా మండల పరిధిలోని డేగుల హాల్ గ్రామమందు గ్రామ రెవెన్యూ కార్యదర్శి దండు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జి తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ మాట్లాడుతూ గ్రామాలలో రైతుల సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ గ్రామ సభల ద్వారా గ్రామాలలోని రైతులు పొలాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలకంఠ, మండల సర్వేయర్ నారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి పత్రికల పాత్ర ఎంతో అవసరం

విశాలాంధ్ర-హెరాళగుంద: రాష్ట్ర అభివృద్ధిలో నాలుగు స్తంభమైన పత్రికల పాత్ర ఎంతో అవసరమని ఎస్సై బాల నరసింహులు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఎస్సై బాల నరసింహులు పోలీస్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, అనిల్, వెంకటేష్, రాజగోపాల్ విశాలాంధ్ర 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాల నరసింహులు మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ఎన్నో ఏళ్ల నుండి నడుస్తున్నదని కార్మిక, బడుగు, బలహీన వర్గాల తో పాటు అన్ని రంగాల విషయాలను పరిశీలిస్తూ ప్రజల ముంగిట వస్తుందని అన్నారు. మండలంలో నేరాలు ఘోరాలు అరికట్టడానికి పత్రికలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో ఆధాం స్తంభమైన పత్రికలు సమస్యలు తీర్చడానికి ప్రభుత్వానికి, ప్రజలకు వంతెనతి పని చేస్తుందన్నారు.

స్పందించిన అధికారులు

విశాలాంధ్ర - హెరాళగుంద: మండలంలోని గజ్జ్ హళ్లిలో రోడ్డేశారు.. మట్టేయడం మరిచారు అనే శీర్షికకు స్పందించిన అధికారులు సిమెంట్ రోడ్డు ఇరువైపులా మంగళవారం ఎర్ర మట్టిని వేశారు. రోడ్డుకు ఇరువైపులా ఎర్ర మట్టి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డ కథనాన్ని విశాలాంధ్ర పత్రికలో సోమవారం వార్తా ప్రచురితమైంది. అధికారులు స్పందించి రోడ్డు ఇరువైపులా ఎర్రమట్టివేసి ట్రాక్టర్ ద్వారా చదివి చేయడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది తప్పినందుకు ప్రజలు అధికారులకు, విశాలాంధ్ర పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను వైసీపీ నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, యల్లప్ప లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహ దారుఢ్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. వైసీపీ నాయకులు లక్ష్మన్న, సోమప్ప దని, కడబూరి, లింగన్న గౌడ్, మదిరె రాముడు, బొడ్డన్న, వీరేష్, కందనాతి మహాదేవ, ఉసేనప్ప, మూకన్న, మల్లయ్య, ప్రభుదాస్ పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ పోటీలలో సత్తా చాటండి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఈ నెల 27 నుంచి 29 తేదీ వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరా పట్టణంలో జరగనున్న 43వ జాతీయ స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీ లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు మంగళవారం కర్నూల్ నుంచి బయలు దేరింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వరుశ రాముడు రాష్ట్ర జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో సత్తా చాటాలని క్రీడలు నిత్య సాధన ద్వారా విజయాలు సాధించవచ్చునని తెలిపారు.

యువత క్రియాశీలక పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - ఆస్పరి: దేశాభివృద్ధి, సమగ్రత ఐక్యత కోసం ప్రజాస్వా పరిరక్షణ కోసం యువత క్రియాశీలక పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆస్పరి సమీపంలోనే రామతీర్థం క్షేత్రంలో ఏఐవైఎఫ్ 10వ మండలం మహాసభను లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐవైఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఖూనీ అయిందని, రాజకీయ కార్యనిర్వహక న్యాయ వ్యవస్థ అన్నీ బీజేపీ చెప్పు చేతల్లో ఉన్నాయన్నారు. యువతకు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కుల, మత, భాషా, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ కులం మత్తులో ముంచుతోందన్నారు. 2014లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి 11 సంవత్సరాల గడుస్తున్నా ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వకుండా, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానీ లకు అప్పనంగా అప్పజెప్తూ ఉన్న ఉద్యోగాలను ఊడ కొట్టిందన్నారు. ఎన్నికల మేనిపెస్టోలో పెట్టిన విధంగా నిరుద్యోగ యువతకు తక్షణమే 5వేలు నిరుద్యోగభృతి అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు, నాయకులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక: ఏఐవైఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా సుధాకర్, ఇస్మాయిల్, ఈశ్వర్, రామచంద్ర, ప్రధాన కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శిలు వీరేశ్, రాజు, శేఖర్, దస్తగిరి కోశాధికారి దస్తగిరిలతో పాటు మరో 26 మందిని మండల కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: సీపీఐ బలోపేతానికి కృషి చేద్దామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,సిపిఐ మండల కార్యదర్శి కల్లు బావిరాజు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల సమితి ముఖ్య నాయకుల సమావేశం నాగనాథనహల్లి గ్రామ శాఖ కార్యదర్శి సిద్దలింగా అధ్యక్షతన జరిగింది. ముందుగా ధనాపురం గ్రామానికి చెందిన ఉదయ్, దొడ్డనగేరి గ్రామానికి చెందిన శేశి రెడ్డి లను అజయ్ బాబు కండువా వేసి సాధారణ పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశాన్ని ఉద్దేశించే అజయ్ బాబు, కలుబావిరాజు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న పార్టీ జండా కట్టలకు రంగులు వేసుకుని పథకావిష్కరణకు ముస్తఫా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీపీఐ పథకావిష్కరణ కార్యక్రమాన్ని శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఎంతో ప్రత్సాత్మకంగా నిర్వహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పార్టీ సభ్యత్వాన్ని విధిగా నిర్వహించే కొత్త సభ్యత్వన్ని నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండల సమితి పేరుపై నిధిని ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంక్ ఖాతా జాయింట్‌గా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, పార్టీ కార్యక్రమాలకు నిధిని ఉపయోగించుకునేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పుకొచ్చారు. జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతానికి కావలసిన అనేక విషయాలను సుదీర్ఘంగా చర్చించారు.

మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కండి - ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండలంలో యువతకు మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐవైఏఫ్ కర్నూలు నగర మాజీ కార్యదర్శి ఎ.రమేష్ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రజాసంఘాలు భవన్ నందు ఏఐవైఎఫ్ మండల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వి.సుధాకర్ అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఏఐవైఎఫ్ కర్నూలు నగర కార్యదర్శి ఎ.రమేష్ మాట్లాడుతూ ఓర్వకల్లు పరిశ్రమల హబ్‌గా పేరుకే, ఉపాధి అవకాశాలు శూన్యం అని ఆయన ఆరోపించారు. స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు 75శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 24/7 గంటలు వైద్యం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు శివ, మునిస్వామి, హరి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక: ఏఐవైఎఫ్ ఓర్వకల్లు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మాజీ ఏఐవైఎఫ్ కర్నూలు నగర కార్యదర్శి ఎ.రమేష్ ప్రకటించారు. ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులుగా జి.బాబు, ఉపాధ్యక్షులుగా సూరి, రమేష్, అయ్యస్వామి, సాయికుమార్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శిగా కె.లక్ష్మణ రావ్ , సహాయ కార్యదర్శులు, రమేష్, ఈదుర్ బాష, వలి, జగదీష్‌లతో పాటు మండల కౌన్సిల్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఘనంగా 72 వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - కర్నూలు: ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 72వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద సి ఎస్ ఆర్ ఎమ్ ఓ చేతులు మీదుగా జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 72,వ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ యూనియన్ ద్వారా వైద్య ఉద్యోగుల న్యాయమైన కోరికలు సమస్యలు ఏదైనా ఉంటే నా దృష్టికి తెస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు.అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మునెప్ప మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అంటే ఒక ఘనమైన చరిత్ర కలిగి సంఘం అన్నారు. శాఖ అధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 1952 డిసెంబర్ 24న ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జండా ఎగరవేసిన అతిపెద్ద సంఘమని, యూనియన్ వైద్య ఉద్యోగుల కోసం త్రీ షిఫ్ట్ డ్యూటీలు కీలక పాత్ర పోషించిందన్నారు. వైద్య ఉద్యోగుల కొరకు ఈ సంఘం అలుపు ఎరగని పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, నాగరాజు, శాఖ సెక్రెటరీ ఖాజాముద్దీన్, శాఖ ట్రెజరర్ సురేష్, యూనియన్ నాయకులు ఆదినారాయణ, నరసింహులు. ఉరుకుందయ్య, శశి రెడ్డి, రమేష్ మల్లికార్జున, పరశురాముడుతోపాటు సభ్యులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బిక్షాటన

విశాలాంధ్ర -ఆస్పరి: పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్ పరిసర ప్రాంతాలలో ఖాళీ ప్లాస్టిక్ ప్లేట్స్ పట్టుకొని బిక్షాటన చేశారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ఖాళీ ప్లాస్టిక్ ప్లేట్స్ తో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, ఉన్నత విద్యా, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జివో నెం.77ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫీజు బకాయిలు, పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు అనిల్, రాజు, మండల నాయకులు బాలు, దివాకర్, రెహమాన్ పాల్గొన్నారు.

శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పత్తికొండ: సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ 99 వసంతాలు పూర్తిచేసుకుని వందేళ్లలోకి అడుగు పెడుతుందన్నారు. పేద ప్రజల కోసం ఎర్రజెండా నీడన ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన నిలబడిన చరిత్ర సీపీఐకి మాత్రమే దక్కిందన్నారు. ఈ నెల 26న ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి పట్టణ పురవీధుల గుండా 100 స్కూటర్లతో భారీ ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. పార్టీ శ్రేణులు శత వార్షికోత్సవాలను విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్. రామాంజనేయులు, మండల సహాయ కార్యదర్శులు రంగన్న, మునిస్వామి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఏజెంట్, సీపీఐ జిల్లా ఆఫీస్ సెక్రటరీ మృతి బాధాకరం

విశాలాంధ్ర - కర్నూలు: అగ్రిగోల్డ్ ఏజెంట్, సీపీఐ జిల్లా ఆఫీస్ సెక్రటరీ గుంగి రమేష్ అకాల మృతి అత్యంత బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణా రెడ్డి, అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లికార్జునలు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ అసోషియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శిగా గుంగి రమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడని వారు తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని, ఆయనలేని లోటు తీరనిదని వారన్నారు. అగ్రిగోల్డ్ ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించాడని, జిల్లాలో ఎందరో అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలిచాడని కొనియాడారు. పార్టీ కార్యాలయంలో పార్టీకి, అన్ని ప్రజా సంఘాలకు సేవలు అందించారని, ఏ చిన్న పని చెప్పినా రాదనకుండా, ఓపికతో నిమ్మలంగా, నిదానంగా పనిచేసి, పార్టీ కోసం కృషి చేశారని వెల్లడించారు. ఇలాంటి వ్యక్తి హఠాత్తుగా మృతి చెందడం వల్ల పార్టీకి తీరని లోటన్నారు. రమేష్ చిన్న వయస్సులోనే కమ్యూనిస్టు పార్టీ భావాలకు అంకితమై పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. రమేష్ మృతి తీరనిదని, ఆయన మృతివల్ల సానుభూతి తెలుపుతూ ఆయన ఆశాయలను సాధిస్తామని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో వెల్లడించారు.

కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో విద్యార్థి మృతి

- హాస్టల్లో ఉండాల్సిన విద్యార్థి రింగు బావిలో అదృశ్యం
- విద్యార్థి మృతిపై పలు అనుమానాలు
- శోకసముద్రంలో విద్యార్థి కుటుంబం

విశాలాంధ్ర - కల్లూరు: కెవి సుబ్బారెడ్డి కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్న రాంప్రసాద్ రెడ్డి (19) హాస్టల్లో ఉండాల్సిన విద్యార్థి హంద్రీ నదిలోని రింగ్ బావిలో శవమై కనిపించడంతో విద్యార్థి మృతి పై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బేతంచెర్ల మండలం ముధవరం గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి కుమారుడు రాంప్రసాద్ రెడ్డి కేవీ సుబ్బారెడ్డి కాలేజీలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతూ మంగళవారం సాయంత్రం స్నేహితులతో కలిసి పెద్దటేకూరు గ్రామ సమీపంలో ఉన్న హంద్రీ నదిలోని బావి దగ్గరకు వెళ్లి తోటి స్నేహితులు ఈత కొడుతుండగా చూస్తూ ఉన్న సమయంలో కాలుజారి రింగు బావిలో పడి ఊపిరాడక మృతి చెందినట్లు పోలీసులు పేర్కొంటు న్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు వారి కుటుంబీకులు మృతికి కారణమైన కెవి సుబ్బారెడ్డి కళాశాల యాజ మాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కోటి రూపా యలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమ వారం విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొని మార్చరి దగ్గరకు వెళ్లి విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించి మృతుని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ ఏఐ మొదటి సంవత్సరం చదువుతున్న రామ్ ప్రసాద్ పెద్దటేకూరు దగ్గర బావిలో నిన్న శవమై తేలాడు. హాస్టల్లో ఉండాల్సిన రాంప్రసాద్ రెడ్డి బావికి ఎలా వెళ్లాడు, ఈత కూడా రాని రాంప్రసాద్ రెడ్డి మిత్రులతో కలిసి ఈత కెళ్ళి చని పోయినట్టు వారి మిత్రుల ద్వారా కుటుంబ సభ్యులకు కాకు ండా బంధువులకు సమాచారం ఇచ్చారు. చనిపోయిన కనీసం తల్లిదండ్రులకు సమాచారం అందించకుండా కళా శాల యాజమాన్యం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలని కళాశాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒకే కొడుకు, నలుగురు కూతుర్లు ఉన్న తండ్రి మంచి ఉన్నత విద్యావంతుడై కుటుంబాన్ని అక్కను పోసిస్తాడని భావిస్తే కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా శవంగా ఇంటికి పంపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ నుండి బయటికి వెళ్లాలంటే అవుట్ పాస్ ఉండాలి, తల్లిదండ్రుల పరిమిషన్ ఉండాలి అనే కళాశాల యజమాన్యం ఇప్పుడెందుకు ఆ పాసులను ఇప్పుడు ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. వెంటనే ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కళాశాల యాజమాన్యంపై మరో ఇలాంటి ఘటన జరగకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మృతి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధనుంజయ తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులు కార్యదర్శి నగేష్, జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అమర్ నాయకులు హర్ష మనోహర్ చింటూ శంకర్ హుస్సేన్ భాష తదితరులున్నారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం.. అనుసరణీయం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: నగరంలోని శ్రీనివాస నగర్ లో ఉన్న స్టాంటన్ బాప్టిస్ట్ చర్చిలో మంగళ వారం ఉదయం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ దేవదూతగా యేసు ప్రభువు భూమి మీదకు వచ్చినప్పటికీ సాధారణ మానవుడిగా జీవించారని పాపాలను తొలగించేందుకు ఈ భూమి మీదకు వచ్చారన్నారు. ఏసు ప్రభువు అందరూ ప్రేమ, ఆనందం, సహాయం, సేవా గుణాలతో జీవించాలని చెప్పారు. సమాజంలో క్రైస్తవులు అతి సున్నిత మనస్కులని వారి జీవన విధానం అందరికీ ఆదర్శ ప్రాయమని చెప్పారు. మదర్ తెరిసా లాంటివారు ఇతర దేశాల నుంచి వచ్చి పేదల కోసం చేసిన సేవలు అందరికీ ఆదర్శప్రాయం అని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవ సహాయం, మేరీ, మతాలకు అతీతంగా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సఫోజ్ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - ఆస్పరి : మండల కేంద్రంలోని నారాయణ ప్రైమ్ స్కూల్‌లో సపాజ్ క్రిస్మస్ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మేరీమాత, క్రిస్మస్ తాత వేషధారణ, నృత్య కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆచారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని, సపోజ్ క్రిస్మస్ జరుపుకోవడానికి గల కారణం దేవుడే మనిషి రూపంలో వచ్చి ఆ ప్రభువు అందరికీ ఆశీస్సులు ఇచ్చేందుకు వచ్చారని విశ్వాసం. అంతే కాదు మానవుల కష్టాలు చూడలేక వారు ఎదుర్కొంటున్న బాధలను విముక్తి చేసేందుకు మానవుని రూపంలో ఆ దేవుడే ప్రజల వద్దకే చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ అకడమిక్ డీన్ షేక్ నిజాం, ఉపాధ్యాయులు గాయత్రి, లావణ్య, చంద్రకళ, నిర్మల, అంజనమ్మ, సౌమ్య, రమాదేవి, పద్మావతి, తులసి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ పోరుబాట

విశాలాంధ్ర - కోడుమూరు : వైసీపీ అధ్యక్షులు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపుపై కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ వైయస్సార్సీపి పోరుబాట కార్యక్రమం చేపట్టనున్నట్లు కోడుమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్, జెడ్పిటిసి రఘునాథరెడ్డి తెలిపారు.వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయ ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో 27వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో కరెంటు చార్జీల బాదుడుపై ప్రజల పక్షాన గొంతు విప్పి, ప్రజా న్యాయం కోసం నిర్వహించే వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలందరూ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని స్థానిక కోట్ల హర్ష కార్యాలయంలో వైసిపి మండల కన్వీనర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కోడుమూరు జడ్పిటిసి రఘునాథరెడ్డి, గూడూరు జడ్పిటిసి మౌలాలి,కర్నూలు జడ్పిటిసి ప్రసన్నకుమార్, గూడూరు ఎంపీపీ సునీతమ్మ తదితర నాయకులతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్ఆర్సీపీ పోరుబాటకు సన్నదం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడురు మండల ఉపాధ్యక్షులు నెహెమియా, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ మాదులు, వైసీపీ నాయకులు రవికుమార్ రెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షులు డి వాసు,రేమట సంపత్ కుమార్,మోహన్ బాబు, ధర్మారెడ్డి, దస్తగిరి, ఎన్ తేనేశ్వరరెడ్డి, ఎం.ప్రభాకర్, ఏకాంబరం, మాధవస్వామి, రామచంద్రుడు, వార్డు సభ్యులు ఆకుల రవి, హనుమంతు, విష్ణుదాస్, ప్రతాప్ రెడ్డి, రాంపురం శివరాముడు, లింగమూర్తి, సోమన్న, రాఘవేంద్ర, వడిదంపాడు వెంకటేష్, మోహన్ బాబు,బడేసాహెబ్,వర్కూరు రఘునాథరెడ్డి, ధర్మారెడ్డి, జగదీష్, ఆకుల రాము, సురేష్, రవిశంకర్, వీరన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలి : డా.జె.పూర్ణచంద్ర

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అంబేద్కర్ కేవలం ఎస్సీల గురించి మాత్రమే మాట్లాడలేదని, ఆయన బీసీల పక్షపాతి కూడానని బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త, మాజీ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు అన్నారు. సాక్షాత్తు పార్లమెంటులో అంబేద్కర్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఐక్యతను, సోదరభావాన్ని సర్వనాశనం చేసిన బీజేపీ పాలనలో.. అంబేద్కర్ లాంటి యుగపురుషులను గౌరవిస్తారని అనుకోవడం మన పొరపాటేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ పేరు పలుకుతూ హేళనగా చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. దీనికి ఇప్పటివరకు అమిత్ షా, బీజేపీ క్షమాపణలు చెప్పకపోగా, పశ్చాత్తాపం వ్యక్తం చేయకపోగా పైపెచ్చు అహంభావంతో వ్యవహరిస్తున్నారు. మా అధినేత్రి మాయావతి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఇవాళ ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో ప్రచ్ఛన్నయుద్ధం పరిస్థితి రాకపోవడానికి, కులతత్వ పార్టీల కుటిలత్వానికి బడుగువర్గాలు మరింత బలవ్వకుండా ఉన్నారంటే అందుకు కారణం అంబేద్కర్ మాత్రమే అన్నారు.అటువంటి అంబేద్కర్ గురించి హేళనగా మాట్లాడిన అమిత్ షా వెంటనే తన కేంద్ర మంత్రిపదవికి రాజీనామా చేసి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ దేశాన్ని ఇద్దరు ముగ్గురు బడా వ్యాపారవేత్తల చేతుల్లో పెడుతున్న బీజేపీకి అసలు రాజ్యాంగం అంటేనే గౌరవం లేదన్నారు.అంబేద్కర్ ఒక రాజకీయ వ్యక్తి కాదు, ఒక ఎస్సీ వర్గాల కోసం పుట్టినవాడు కాదు, ఎప్పుడూ దేశభవితను, బాగును నిస్పాక్షికంగా, సరైన దృక్పథంతో కాంక్షించిన దార్శనికుడు. అలాంటి అంబేద్కర్‌ను అవమానిస్తూ ఉంటే మేం చూస్తూ ఊరుకోమన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పేవరకు, తన మంత్రిపదవికి రాజీనామా చేసేవరకు పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, మద్దతుదారులు పెద్దఎత్తున వచ్చి నిరసన తెలిపారు.

ఎల్లార్తి హజరత్ షాషా శెక్షావలి స్వామిని దర్శించుకున్న రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్

విశాలాంధ్ర - హెరాళగుంద: రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గానూతనంగా నియమితులైన సంధర్భంగా మంగళవారం ఎల్లార్తి హజరత్ షాషా శెక్షావలి స్వామివార్లను దర్శించుకున్నారు. స్థానిక మైనారిటీ సహోదరలను, గ్రామ ప్రజలను ఆత్మీయతంగా పలకరించి స్థానిక దర్గా అభివృద్ధి సమస్యల గురించి తెలుసుకున్నారు. భవిష్యత్తులో దర్గా అభివృద్ధి కోసం తన వంతుగా వక్ఫ్ బోర్డు నిధుల ద్వారా సహాయ సహకారాన్ని అందిస్తానని అన్నారు. వక్ఫ్ డైరెక్టర్ షేక్ ఖాజా ఎల్లార్తి గ్రామానికి వచ్చిన సంధర్భంగా స్థానిక మైనారిటీ సహోదరులు, గ్రామ ప్రజలు, చుట్టుపక్కల ఇతర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు షాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

పరివార దేవతామూర్తులకు పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో మంగళవారం నాడు బయలు వీరభద్ర స్వామికి మరియు సుబ్రమణ్య స్వామికి నందీశ్వరునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు షోడశోపచార పూజలను ఆలయ అర్చక స్వాములు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించి, ప్రత్యేక పూజలను సర్కారీ సేవగా నిర్వహించారు.

ఘనంగా హైటీ కార్యక్రమ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. నంద్యాల పట్టణం మున్సిపల్ టౌన్ హాలులో ఉమ్మడి జిల్లాల మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి సబిహా పర్వీన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన హైటీ క్రిస్టమస్ - 2024కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టియన్ హై టీ కార్యక్రమంలో సంతోషకరంగా ఉందన్నారు. క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్లు అధికారులు అందరూ కలిసి ఐకమత్యంగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాస్టర్లు డా.ఎల్.ఇమ్మానియేల్, విజయ భాస్కర్, ఏసన్న, మణి భాస్కర్, సుందర్, రాజు, పీటర్, జానయ్య, కిరణ్ కుమార్ తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, నాయకులు బుగ్గ రాముడు, మున్నాతో పాటు టిడిపి నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీ ఉమా మాధవ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక సంతోష్ నగర్‌లోని శ్రీ ఉమా మాధవ పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ బి.మాధవకృష్ణ విద్యార్థులతో మాట్లాడుతూ మన పండుగలు మన దేశ సంస్కృతిని, ఔన్నత్యాన్ని చాటుతూ యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు. జీసస్ మన అందరికీ ఆదర్శ భావాలను తెలియపరచి, సంఘములో ఎలా నడుచుకోవాలో, విద్యాబుద్ధులతో ఉన్నత స్థాయిని ఎలా చేరుకోవాలో చక్కగా విష విశదపరచి మన అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. జీసస్‌లోని శాంతిని ,పరోపకారాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జీసస్‌ను ప్రార్థిస్తూ క్రిస్మస్ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు జీసస్ వేషధారణలతో చూపరులను కనువిందు చేశారు. ఉపాధ్యాయులందరూ ముందస్తు క్రిస్మస్ వేడుకలలో పాల్గొని, సంతోషంతో మిఠాయిలు పంచుకోవడం జరిగింది.

వర్మీ కంపోస్ట్ వల్ల అధిక దిగుబడి సాధించవచ్చు

విశాలాంధ్ర - హెరాళగుంద: మండలం లోని రైతులు వర్మీ కంపోస్ట్ వల్ల అధిక దిగుబడి సాధించవచ్చని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. హెూలాగుందలో మంగళవారం వామ పాముల వృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 200 కేజీల వాము పాములను తీసుకువచ్చి పేడ ఎరువులు వదిలి నానబెడుతున్నామని అన్నారు. రైతులు రూ.10 కేజీ ప్రకారంగా వర్మి కంపోస్ట్ ఎరువును తీసుకో వెళ్ళచ్చని అందుకోసం సర్పంచ్ చలువాది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడును సంప్రదించవచ్చని అన్నారు. సేంద్రియ ఎరువు వల్ల పంటలకు ఎలాంటి రోగాలు రావని, అధిక దిగుబడిని రైతులు సాధించవచ్చు అని అన్నారు. సర్పంచ్ చెలువాది రంగమ్మ, పాలకవర్గుల సహకారంతో వర్మీ కంపోస్టు తయారీ నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు

బేడ బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ మంజూరు చేయాలి

విశాలాంధ్ర - హెరాళగుంద : దేశం, రాష్ట్రంలో పుట్టి పెరిగిన బేడ బుడగ జంగాలకు సర్టిఫికెట్ లేదని ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగకు తెలియదా, ఎప్పుడూ మాలలపై విషం చిమ్మే మందకృష్ణ బేడ బుడగ జంగాలకు కనీసం రిజర్వేషన్స్ లేవని ఉన్న రిజర్వేషన్లు వర్గీకరణ చేయాలని మాట్లాడుతున్నారని జిల్లా మహానాడు కార్యదర్శి హెబ్బటం హెున్నూరప్ప అన్నారు. ఇలా కుల సర్టిఫికెట్ లేక చదువులాపేసి వేషాలు వేసుకుంటూ భిక్షాటన చేస్తూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటున్నారని, అలాంటి వారిపై ధ్యాస లేదా మాటకు ముందు మాల మాట తర్వాత మాల దోచేశారని అంటున్నారే మరి బుడగ జంగాల రిజర్వేషన్స్ ఎవరు దొబ్బి తిన్నారని వాపోయారు. బేడ బుడగ జంగాల కుల సర్టిఫికేట్ మంజూరు చేయించి తర్వాత వర్గీకరణ అంశం రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ చేయమని వివిధ మాల సంఘాలు బహిరంగంగానే చెప్పారని, అమిత్ షా అంబేద్కర్ అవమానిస్తే ఉలుకు, పలుకు లేకుండా ఉన్నారన్నారు. మోడీ, అమిత్ షా, మంద ఏలియా అలియాస్ మందకృష్ణ మాదిగలకు అంబేద్కర్ అన్న రాజ్యాంగం అన్న గౌరవం లేదని మాల మహానాడు నాయకులు హెబ్బటం వన్నురప్ప లింగంపల్లి మల్లికార్జున అన్నారు.

టీడీపీ సభ్యత్వం వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - హెరాళగుంద: హెరాళగుంద క్లస్టర్ వన్‌లో టిడిపి సభ్యత్వాన్ని వేగవంతం చేయాలని క్లస్టర్ వన్ ఇంచార్జ్ సర్పంచ్ జీకే సుధాకర్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. పార్టీ అభివృద్ధికి క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, టిడిపి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ సభ్యత్వాన్ని చేయించుకుంటే రూ.5 లక్షల బీమా పరిహారం వల్ల కుటుంబ భద్రత కలుగుతుందని అన్నారు. టిడిపి అభివృద్ధికి అందరూ కష్టపడాలని కోరారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చటాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వినియోగదారులు వారికి ఉన్న హక్కుల పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అందుకు రూపొందించిన చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.మంగళవారం సిల్వర్ జూబ్లీ కళాశాల ఆడిటోరియంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1986వ సంవత్సరంలో మొదటగా వినియోగదారుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అందుకు అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం డిసెంబరు 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ చట్టంలో వివిధ రకాల సవరణలు చేయడం జరిగిందని తద్వారా ఆన్లైన్ మాధ్యమంలో కొనుగోలు చేసిన వస్తువులు కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. వినియోగదారులు రోజు వారి దినచర్యలో భాగంగా నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో నాసిరకం, ఎక్స్పైరీ లేని మందులు కొనుక్కోకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఎంఆర్పి ధరలకే కొనుగోలు చేయాలన్నారు. రోడ్ల మీద చేసే విక్రయించే ఆకర్షణీయమైన తినుబండారాలను తినడం వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కళాశాల ఆవరణంలో వివిధ శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్/ల్యాబ్స్‌ను విద్యార్థులు కూడా పరిశీలించాలన్నారు. వినియోగదారుల అవగాహన కోసం కేంద్ర ప్రభుత్వం జాగో గ్రాహ జాగో అనే స్టాండర్డ్ స్లోగన్ కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు..జాగృతి యాప్ ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా డిసెంబరు 18వ తేది నుంచి డిసెంబరు 24వ తేది వరకు వినియోగ దినోత్సవ వారోత్సవాలు కూడా విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.అనంతరం క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్ ,వినియోగదారుల సంఘం సభ్యులు నారాయణ రెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం జిల్లా పౌర సరఫరాల అధికారి జాయింట్ కలెక్టర్ ను శాలువ, మొమెంటోతో సత్కరించారు. అంతకుముందు కళాశాల ఆవరణంలో ప్రాంతీయ ప్రయోగశాల నీటి నమూనాల పరిశీలన స్టాల్, తూనికల కొలతల శాఖ స్టాల్, ఔషద, ఫుడ్ సేఫ్టీ స్టాల్ ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, సివిల్ సప్లైస్ డిఎం సంధ్యారాణి, ఆర్టీఓ లాలొసింగ్ చౌహాన్, ఫుడ్‌సేఫ్టీ అధికారి రాజగోపాల్, ఎల్డిఎం రామచంద్రరావు, మున్సిపల్ హెల్త్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వరరెడ్డి, ఔషద నియంత్రణ అధికారి రమాదేవి, వినియోగదారుల సంఘం కార్యదర్శి శివమోహన్ రెడ్డి, సివిల్ సప్లైస్ సిబ్బంది, కెవిఆర్ కళాశాల, సిల్వర్ జూబ్లీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ, రిటైర్డ్ ఐజీ

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ఓర్వకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మాజీ ఎమ్మెల్సీ, రిటైర్డ్ ఐజీ గుట్టపాడు సర్పంచ్ ఎన్.మోహన్ రెడ్డి మాజీ కార్పొరేటర్ సురేంద్ర రెడ్డిలు మంగళవారం పాఠశాలను సందర్శించడమైంది. ఈ సందర్భంలో విద్యార్థులకు ఆడుకోవడానికి కావలసిన స్పోర్ట్స్ కిట్లను మాజీ ఎమ్మెల్సీ, రిటైర్డ్ ఐజీ మహమ్మద్ ఇక్బాల్ అందజేశారు. విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఉండడం కోసం అదనంగా వాటర్ ట్యాంకుల ఏర్పాటు కొరకు రూ.20 వేలు అందజేశారు. కబడ్డీ, ఖోఖో కోర్టులను ఎర్రమట్టితో వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో పాఠశాల పూర్వ విద్యార్థి అయిన గుట్టపాడు సర్పంచ్ ఎన్.మోహన్ రెడ్డి విద్యార్థులకు తాగునీటి కొరకు అదనపు ట్యాంకు కొరకై పాఠశాల హెడ్ మాస్టర్‌కి రూ.10 వేలను అందజేశారు. పాఠశాలలోని ప్రార్థన స్థలాన్ని ఎర్రమట్టితో చదును చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రామచంద్ర రెడ్డి స్పోర్ట్స్ కిట్స్, వాటర్ ట్యాంకుల ఏర్పాటు కొరకు రూ.20వేలు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి,భాస్కర్, రామాంజనేయులు, చంద్ర శేఖర్ రాజు,హరి ప్రసాద్ పాల్గొన్నారు.

అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలి

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ డిమాండ్ చేశారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషని ఆయన చాంబర్లో కలిసి మెమోరాండం సమర్పించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ రాజ్యసభలో కేంద్ర మంత్రి అమిత్ షా భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, గత వారం రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టుచున్నామన్నారు. అందులో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కర్నూలు జిల్లా కలెక్టర్ ద్వారా అమిత్ షా మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని కోరుతూ మెమోరాండం ఇవ్వడం అయినదని మురళి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్‌సి బజారన్న, అనంతరత్నం మాదిగ, షేక్ మాలిక్, సయ్యద్ నవీద్, డివి సాంబశివుడు, మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

కలుగొట్లలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో పొలం పిలుస్తున్న కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి నిజం పేర్కొన్నారు మంగళవారం ఆయన కొ లుగొట్ల గ్రామంలో రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనగ పంటలో ప్రస్తుతం మొదలు కుళ్ళు తెగులు, వేరుకుళ్ళు తెగులు ఆశించి అక్కడక్కడ మొక్కలు చనిపోవడం తెలిపారు. వారం పది రోజులు క్రితం పడిన వర్షాలకు పైతెగుళ్ల ఆశించడం గమనించడమైనది. ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉండటం వలన తెగులు వ్యాప్తి కింద కుండా నివారించవచ్చును అని ఆయన తెలిపారు. నివారణ చర్యగా పురుగుమందులతోపాటు సాఫ్ పౌడర్, హెక్స కోనజోల్ మందులు కలిపి పిచికారి చేసుకొని తెగులు వ్యాప్తిని అరికట్టుకొనవచ్చు అనిఆయన అన్నారు.తెగులు సోకిన మొక్కలు పీకి వేసి ఆ ప్రదేశంలో సాఫ్ పౌడర్ కలిపిన నీళ్లను భూమిలో పోయడం వలన తెగులు వ్యాప్తి తగ్గించుకోవచ్చును. శనగ పంటలో అక్కడక్కడ సూక్ష్మ పోషక లోపాల వలన ఆకులు తెలుపుగా మారడం గమనించడం అయినది నివారణ చర్యగా 19. 19 .19లేదా 13.0.45 నీటిలో కరిగే ఎరువులతో పాటు తో పాటు ఫార్ములా 4 ను కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచ్చికారి చేసి నివారి నివారణ చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగినా కౌలు రైతులు బ్యాంకులను సంప్రదించి పంటలపై పంట రుణము పొందవచ్చునని, మరిన్ని వివరాలకు రైతు సేవా కేంద్రంలో వెళ్లి నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలియజేయడమైనది. కందివేసిన రైతులు రైతు సేవా కేంద్రంలో సంద్శించి మార్కెట్ ధరతో ప్రభుత్వం కందులు కొనుగోలు చేయుచున్నదని, రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ పోటీలలో సత్తా చాటండి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఈ నెల 27 నుంచి 29 తేదీ వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరా పట్టణంలో జరగనున్న 43వ జాతీయ స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీ లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు మంగళవారం కర్నూల్ నుంచి బయలు దేరింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు రాష్ట్ర జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో సత్తా చాటాలని క్రీడలు నిత్య సాధన ద్వారా విజయాలు సాధించవచ్చునని తెలిపారు.

క్రీస్తు జననం అపూర్వమైంది

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూలు : క్రీస్తు జననం అపూర్వమైనదని, అలాగే కర్నూలు జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు పాలకమండలి మాజీ సభ్యులు పి మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగినవి. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మురళీకృష్ణ మాట్లాడుతూ యేసు క్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచ వ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడం అని, యేసు మన కోసం చనిపోయి తిరిగి బ్రతికాడని, క్రైస్తవులు గుర్తుంచు కుంటారన్నారు. క్రీస్తు జననం వల్ల రెండు అపూర్వ ఘట్టాలు మానవ చరిత్రలో ఆవిష్కరింప బడ్డాయని అవి క్రీస్తుకు పూర్వం, క్రీస్తు శకంగా గుర్తింపులోకి వచ్చాయన్నారు. అనంతరం పాస్టర్ రెవరెండ్ జీవన్ మాట్లాడుతూ లిక్రీస్తు ప్రేమ, ఆప్యాయతలను పెంచు, శాంతిని పంచులి అంటూ పాపాల నుండి ప్రజలను విముక్తి చేయడానికి జన్మించిన క్రీస్తు ఆ ప్రజల కోసమే ముళ్ళ కిరీటాన్ని ధరించి, సిలువపై రక్తం చిందించాడనీ ఈ ప్రపంచానికి క్రీస్తు ప్రేమ తత్వమే దేవోపదేశము ..మానవత్వమే సారాంశము అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీసీ చర్చ్ క్వాయర్ వారు పాటలు పాడి దేవుణ్ణి స్తుతించారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాస్టర్ రెవరెండ్ జీవన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఎం సుధాకర్ బాబు, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పిజి రామ్ పుల్లయ్య యాదవ్, కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని బాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాని ఖాదర్ లింగ గందోత్సవం

విశాలాంధ్ర - కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంలో వెలసిన శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి పదవ ధర్మకర్త, ముతవాలిగా 41 సంవత్సరాలు శ్రీ సయ్యద్ సాహెబ్ పీర్ హుస్సేనీ చిస్తి జనవరి 2022 స్వర్గస్తులయ్యారు. ఈయన ఉరుసు మహోత్సవం కర్ణాటకలోని బళ్ళారి జిల్లా కురుగోడు నిర్వహిస్తున్నట్లు 11వ ధర్మకర్త వారి తనయుడు సయ్యద్ జైనుల్ ఆబుద్దిన్ చిస్తే తెలిపారు. మంగళవారం గంధం, బుధవారం ఉరుసు, కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌతాళం జగద్గురు ఖాదర్ లింగస్వామి దర్గా నుండి గంధం పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకొని కర్ణాటక కురుగొడుకు బయలు దేరింది. ఈ కార్యక్రమంలో కురుగోడు దర్గా ధర్మకర్త, కౌతాళం దర్గా పీఠాధిపతి సయ్యద్ ఖాదర్ బాష హుసేని చిట్టి, సోఫీ సర్ మస్త్ దర్గా వంశస్థులు సయ్యద్ దూద్ బాష, సర్ మస్త్, శిష్య బృందం, భక్తులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - నందవరం: పాఠశాలలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పథకం విషయములో వంట ఏజెన్సీలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి హెచ్చ రించారు. మంగళవారం మండల కేంద్రమైన నందవరంలోని ఎంపీపీ ఎస్ తెలుగు మెయిన్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని సంబంధిత రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు శుచితో పాటు రుచికరంగా అందించాలనీ, వంట ఏజెన్సీ వారికి సూచించారు. విద్యార్థులకు గణితం విషయానికి సంబంధించిన సులభంగా చతుర్విధ ప్రక్రియలు, జామెట్రీకి సంబంధించి సులభ పద్ధతులను అర్థవంతంగా చక్కగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, హుస్సేన్‌బి లు పాల్గొన్నారు.

18 ఏళ్లలోపు పిల్లలు బైకు నడిపితే చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: 18 ఏళ్ల లోపు పిల్లలు బైకు నడిపితే చట్టరీత్యా నేరం కోవెలకుంట్ల ఎస్సై మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కోవెలకుంట్ల పట్టణంలోని సివి రామన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు యువతీ యువకులు బైకును నడపడం చట్టరీత్య నేరం అన్నారు. అర్హులైన వారు కూడా బైకు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. అతివేగంగా బైకు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదం జరిగి కొంతమంది అవిటివారిగా మారడం మరి కొంతమంది పూర్తిగా చనిపోవడం జరుగుతుందన్నారు. తగినంత వేగంతో బైకులు నడిపి ప్రమాదాలను నివారించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.